విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 12, మే 2024 8 పేజీలు

సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన ఎస్పీ ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

విశాలాంధ్ర - కమలాపురం : ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా ఎస్పీ కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం వల్లూరు పరిధిలో క్రిటికల్ గ్రామాలుగా గుర్తించిన మాచి రెడ్డి పల్లి, దేవరాజు పల్లి, కంచనగారి పల్లి, కోగటం, ఊరుటూరు గ్రామాలను సందర్శించి పరిశీలించారు. గ్రామస్తులతో ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపులు ఎవరైనా చేసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లూరు ఎస్.ఐ వెంకటరమణ, కమలాపురం ఎస్.ఐ హృషికేశవ రెడ్డి, వి.ఎన్ పల్లి ఎస్.ఐ వెంకట్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ, రాజీవ్ గాంధే హైలెట్‌గా..

ముగిసిన ప్రచార ఘట్టం

మూడు పార్టీల అధినేతల ప్రచారం.- కేంద్ర నేతల ప్రచారం పర్యటనలు
తలుకు బెలుకుల్లేకుండా సాగిన ప్రచారం పర్వం
మండుటెండల నుంచి ఊపిరి పీల్చుకున్న అభ్యర్థులు

విశాలాంధ్ర, బ్యూరో ,కడప, అన్నమయ్యజిల్లా: నూట ఇరవై సంవత్సరాలుగా ఎన్నడూ లేని నిప్పుల కొలిమిలా మారిన ఎండాకాలంలో 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారం కడప ,అన్నమయ్యజిల్లా ల లో వాడిగావేడిగా ముగిసింది.బరి లో సై అంటే సై అంటూ పోటీ పడుతున్న అభ్యర్థులు ,పార్టీ నేతలు వాగ్బాణా లు , విమర్శలు ,ఆరోపణలు ఎన్ని కల వాతావ రణం సెగలు రేపింది. గత న్నికల్లో లాగా సినీ తారల తలుకు బెలుకులు కనిపించలేదు కానీ జాతీయ నా యకులు, రాష్ట్రం లోని మూడు ప్రధాన పార్టీల అధి నేత ల పర్యటనలతో ఎన్నికల ప్రచారం ఈసారి సార్వత్రిక ఎన్ని కల ప్రచారం ప్రాధాన్యం సంతరించుకుంది. నెల రోజులకు పైగా గతంలో ఏ ఎన్నికల్లో లేని విధంగా అభ్యర్థులు, నేతలు మలమల మాడే ఎండల్లో చెమట లు కక్కుతూ ఓర్పు నేర్పుతో ప్రచారం సాగించారు.

ప్రధాని నరేంద్ర మోడీ: అన్నమయ్య జిల్లా కలికిరి మండలం లో జరిగిన సభ లో మాజీ ముఖ్యమంత్రి ,బీజేపీ యంపి అభ్యర్థి కిరణ్ కుమార్రెడ్డి గెలుపుకోసం ప్రచారం చేశారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పై దుమ్మెత్తి పోయడం హైలెట్ గా నిలిచింది.

రాజీవ్ గాంధీ పర్యటనే హైలెట్ : ఈసారి సర్వత్రిక ఎన్నికల్లో ఏఐసిసి అగ్రనేత రాజీవ్ గాంధీ పర్యటన హైలెట్ గా మారింది. ప్రచారం పర్వానికి చివరి రోజైన శనివారం కడపకు వచ్చారు. కడప జిల్లా కు చేరుకున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ లో నివాళులర్పించి అనంతరం సుమారు ఒంటిగంట సమయం లో కడప పుత్తాఎస్టేట్ కు చేరుకొని కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి తోపాటు జిల్లాలోని అసెంబ్లీ అభ్యర్థుల కు మద్దతుగా బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు ,జగన్, పవన్ లను విమ ర్శించారు.దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, తన తండ్రి రాజీవ్ గాంధీ అన్నదమ్ముల లాంటి వారని ,రాజశేఖర్ రెడ్డి కూతురు షర్మిల నా చెల్లెలని మాట్లాడుతూ వైఎస్ అభిమాను లు దగ్గర అయ్యే విధంగా మాట్లాడారు.

హోరెత్తిన అధి నేతలు పర్యటనలు: ఉమ్మడి కడప జిల్లాలో ఎన్నికల ప్రచారం అధినేతన పర్యటనలతో హెూరెత్తిం చింది. ఓవైపు మండే సూర్యుడు మరోవైపు సెగలు గక్కే రాజకీయ వ్యాఖ్యలతో పార్టీ అధినేతల ప్రచారం లో పాల్గొనడంతో రాజకీయా లను మరింత వేడెక్కిం చాయి .ప్రచార పర్వం గరం గరంగా మారింది .సొంత జిల్లాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్ రెడ్డి సిద్ధం సభలతో నాలుగు సార్లు కడప పార్లమెంటు లో పర్యటించారు. కడప పార్లమెంటు మెంటులోని ప్రొద్దుటూరు ,మైదుకూరు, పులివెందుల ,కడపలలో పర్యటించి వైసిపిని మరో సారి అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు .అంతేకాదు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా -5లో

పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

బారికేడింగ్ పటిష్టంగా ఉండాలి
జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర -మదనపల్లి: జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రాయచోటి పట్టణంలోని నురాని మసీదువీధి, గుర్రంకొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పోలింగ్ కేంద్రాలు, మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, ఈశ్వరమ్మకాలనీలోని పోలింగ్ కేంద్రాలను కురబలకోట మండ లం, మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ర్యాంపు, త్రాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్, లైటింగ్ తదితర వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా బార్ కేడిగ్ పటిష్టం గా ఉండాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు -5లో

అరాచక పాలనను..

-వార్త మెయిన్‌లో

అంతమొందించాలి

రాష్ట్రంలో బలంగా ఇండియా కూటమి

రాజంపేట పార్లమెంట్ అసెంబ్లీ, అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

ఇండియా కూటమిదే విజయం

విశాలాంధ్ర- పులివెందుల: సార్వత్రిక ఎన్నికల్లో అటు దేశం లోనూ ఇటు రాష్ట్రంలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింగం రామకృష్ణారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన శనివారం పులివెందుల నియోజకవర్గం వేంపల్లె మండలం చెర్లోపల్లె, కత్తలూరు తదితర గ్రామాలల్లో కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రూ.2లక్షల వరకు రుణమాఫీ ఉంటుందని, ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే నెలరోజుల లోపే పరిహారం రైతు ఖాతాలో జమచేస్తారన్నారు. ప్రతి పేద మహిళకు ఏడాదికి లక్షరూపాయల చొప్పున ఆర్థికసాయం అందజేస్తారన్నారు. కడప లోక్‌సభ నుంచి వైఎస్ షర్మిలారెడ్డి సుమారు రెండులక్షల ఓట్లపైనే మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

కూటమి అభ్యర్థులకు రాష్ట్ర సగర(ఉప్పర) సంఘం మద్దతు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: రాష్ట్రంలోని సగర కులస్థులు కూట మికే మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సగర జేఏసీ చైర్మెన్ మాదాసు మురళీ తెలిపారు. స్ధానిక జిల్లా సగర సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో జగన్ మోహన్ రెడ్డి సగర కులస్థులకు రాజ్యాం గ పదవులతో పాటు బీసీ-డీలో ఉన్న సగరులను బీసీ-ఏకి చేరుస్తా విద్య ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తా అంటూ ప్రగల్భాలు పలికారని చివరకు మొండి చేయి చూపించారని అన్నారు. సగర కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కేటాయించకుండా నిర్వీర్యం చేశారన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి కళ్యాణ మండపానికి డబ్బులు ఇస్తా అని చెప్పి కాలం గడిపారని అన్నారు. కూటమి అభ్యర్థులకు ఓట్లేసి గెలిపిస్తేనే తిరిగి రాష్ట్రం అన్ని రకాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం కార్యదర్శి రాజశేఖర్, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు వరుకూటి సుబ్బరాయుడు, నాయకులు రవి, చంద్రలు పాల్గొన్నారు.

కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్ అమలు

కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్

విశాలాంధ్ర - కడప: కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈనెల 11వ తారీకు సాయంకాలం 6 గంటల నుంచి జూన్ 6వ తారీకు వరకు సెక్షన్ 144 అమలులో ఉంటుందని కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు మరియు లోక్ సభకు సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి మరియు ఎన్నికల నిర్వహణలో అవాంఛనీయ సంఘటనలను నివారించడం కోసం కడప నియోజకవర్గం పరిధిలో క్రింద తెలిపిన విధంగా సిర్ పిసి 1973 లోని సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నియమ నిబంధనలు మే 11 సాయంకాలం 6 గంటల నుంచి జూన్ 6 వరకు ఉంటాయని కడప డి.ఎస్పీ తెలిపారు. ఈ నియమ నిబంధనలు ఏ వ్యక్తి అయినా పాటించకపోతే ఐపిసి సెక్షన్ 188 కింద శిక్షార్హులు అవుతారని డి.ఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు...

వైసీపీని గెలిపిద్దాం - సంక్షేమానికి పట్టంకడదాం

విశాలాంధ్ర- పులివెందుల: వైసీపీని గెలిపిద్దాం సంక్షేమానికి మరోసారి పట్టంకడదాంటూ రాయల్ కాపునాడు స్టేట్ అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు గండి దేవస్థానం చైర్మన్ కావలి కృష్ణ తేజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలమూరు పెద్ద వీరయ్య దేవస్థా నం బోర్డు మెంబర్ బత్తెన శేఖర్‌లు పిలుపునిచ్చారు. పులివెందుల పట్టణంలో శనివారం వారు విలేకరుల తో మాట్లాడుతూ 2024 జనరల్ ఎలక్షన్స్‌లో ఏ పార్టీకి ఓటేయాలో తమ కులస్తులకు తెలియజేశ ామన్నారు. సీఎమ్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల రూపంలో గృహవసతి కాపు నేస్తం విద్యా దీవెన వసతి దీవెన ఆరోగ్యశ్రీ భావి తరాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెమలు చేసి ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. అలాగే కాపు బలిజ తెలగా ఒంటరి కులాల కోసం కాపు నేస్తం పథకం తెచ్చి 45 ఏళ్ల నిండిన మహిళలకు సంవత్సరానికి 15000 చొప్పున నాలు గేళ్లలో 60 వేలు ఆర్థికసాయం అందించా రన్నారు. 2024 మేని ఫెస్టోలో భాగంగా ఈ 60 వేలను రూ. 1,20 లక్షలకుపెంచి ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. 2024 జనరల్ ఎలక్షన్‌లో కాపు సామాజిక వర్గానికి వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున ఎమ్మెల్యే సీట్లు 33 ఇస్తూ ఎంపీ సీట్లు మందికి కేటాయించారన్నారు. టిడిపి పార్టీ 13 జన సేన పార్టీ 10 ఇచ్చింది పార్లమెంట్ మూడు సీట్లు మాత్రమే కేటాయించారన్నారు. ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి కాపు బలిజ తెలగలకు సరైన న్యాయం చేశారని, ఎన్డీఏ కూటమి కాపు బలిజ తెలగలకు సరైన హామీ ఇవ్వకపోగా వారిలో వారికి సరైన అవ గాహన లేక ఇష్టం వచ్చిన స్టేట్మెంట్లు ఇస్తున్నారన్నా రు. ఈ విధంగా చూసుకుంటూ పోతే కాపు సామాజిక వర్గానికి సరైన న్యాయం చేసే దిశ నిర్దేశం లేదని తెలుస్తుంది ఈ నెల 13వ తేదీన సోమవారం జరిగే ఎన్నికల్లో 175 అసెంబ్లీ అభ్యర్థులకు అలాగే 25 పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించవలసిందిగా వారు విజ్ఞప్తిచేశారు.

వైసీపీ పాలనలో అభివృద్ధిశూన్యం

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఐదు సంవత్సరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం అభివృద్ధి జరగలే దని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొ న్నారు. శనివారం టీడీపీ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యు వత అల్లాడుతున్నారని, ప్రాజెక్టులను ఏ మాత్రం పట్టించుకోలేదని కావుల ప్రజలు అన్ని విధాల ఆలో చన చేసి రాష్ట్రాన్ని ఏ పార్టీ అయితే అభివృద్ధి పథంలో నడిపిస్తుందో ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. వైకాపా ఈ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని పూర్తి గా నిర్లక్ష్యం చేసిందని, మరో సారి వైకాపా అధికారంలోకి వస్తే ఇక్కడి రైతులు ఉపాధి హామీ పనులకు వెల్లవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేస్తామని ఇది దుర్మార్గమైన చర్యగా అని పేర్కొన్నారు. కావున రైతులు ఆలోచించి వైకాపా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధిని పక్కన పెట్టి నవరత్నాలను నమ్ముకొని పరిపాలన చేస్తున్నార న్నారు.

నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

విశాలాంధ్ర -కడప : రోగుల ప్రాణాలను రక్షించేందుకు కీలకమైన సహకారాన్ని అందిస్తున్న నర్సులను హైలైట్ చేసి.. వారికి తగిన గుర్తింపు ఇవ్వడానికి ఏటా మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుతున్నారు. వైద్యులకు సహాయం చేయడం నుంచి.. ఆసుపత్రుల్లో లేదా ఇంట్లో కోలు కుంటున్న లేదా మరణిస్తున్న రోగులకు చికిత్స చేయ డంలో నర్సులు అవసరమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తారు.నైటింగేల్? సేవలకు గుర్తుగా..మే 12వ తేదీ, 1820న జన్మించిన బ్రిటీష్ నర్సు, గణాంకవేత్త ఫ్లోరెన్స్ నైటింగేల్ ఆధునిక నర్సింగ్ స్థాపకురాలిగా గుర్తింపు పొందారు. టర్కీలో క్రిమియన్ యుద్ధంలో బ్రిటీష్, మిత్రరాజ్యాల సైనికులకు ఫ్లోరెన్స్ కీలకమైన సహాయాన్ని అందించింది. క్రిమియన్ యుద్ధం (1854-1856) సమయంలో, గాయపడిన సైనికుల కు సేవ చేయడానికి ఆమె స్వచ్ఛందంగా నర్సుగా నియమించారు. నైటింగేల్ రోగులకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి, వేగవంతంగా కోలు కోవడంలో సహాయపడటానికి.. శుభ్రత, సరైన పారి శుద్ధ్య పరిస్థితుల ఆవశ్యకతను నొక్కి చెప్పింది. ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినోత్సవం, నర్సింగ్, సాంఘి క సంస్కరణలలో ఆమె చేసిన కృషికి గుర్తుగా.. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ఆమె 202వ జయంతి. బ్రిటిష్ నేషనల్ ఆర్మీ మ్యూజియం వెబ్‌సైట్ ప్రకారం ఆమె 'తూర్పులోని హాస్పిటల్స్‌లో మహిళా నర్సుల సూపరింటెండెంట్‌గా' గుర్తింపు పొందారు.

ది లేడీ విత్ ది ల్యాంప్: ప్రస్తుతం టర్కీలోని స్కుడార్‌లో ఉన్న సమయంలోనే ఆమె "ది లేడీ విత్ ది ల్యాంప్"గా గుర్తింపు పొందింది. ఫ్లోరెన్స్ గాయపడిన సైనికుల మంచాల వెంట చేతిలో దీపంతో నడుస్తూ.. వారికి సహాయం అవసరమా లేదా అని తనిఖీ చేసేది. ఇలా ఆమె జీవితాంతం పారిశుధ్యం గురించి, నర్సింగ్ సంస్కరణల కోసం ప్రచారం చేసింది. శిక్షణ పొందిన నర్సులు, మెరుగైన నర్సింగ్ సౌకర్యాల కోసం నిధుల అవసరాన్ని ఆమె ఉన్నతాధికారులకు హైలైట్ చేసింది.

థీమ్ ఏంటంటే: ఈ సంవత్సరంఅంతర్జాతీయ నరుల దినోత్సవం థీమ్ నర్సెస్ ఎ వాయిస్ టు లీడ్ నర్సింగ్ లో పెట్టుబడి పెట్టండి ప్రపంచ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నర్సుల హక్కులను గౌరవించండి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సులు తమ వెబ్ సైట్ లో ప్రకటించారు.ఈ థీమ్ ఫ్లోరెన్స్ చేసిన అదే ఆందోళనలను హై లైట్ చేస్తుందని ఆంధ్రప్రదేశ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ జి.కమాల్ బి మరియు స్టాఫ్ నర్సు అబ్బరాజు సుప్రజ శనివారం విశాలాంధ్ర తో మాట్లాడుతూ పేర్కొన్నారు. ఒకే క్యాడర్ ఒకే వేతనం అమలు చేయాలి.అన్ని విభాగాల కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయటానికి నిర్దిష్ట కాలపరిమితితో జీఓ ఇవ్వాలి.కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను అందరినీ రెగ్యులర్ చేయాలి.ఇవ్వాలి నోటిఫికేషన్ చెయ్యాలి రెగ్యులరైజేషన్.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి: సీఐ

విశాలాంధ్ర-గాలివీడు: సాధారణ ఎన్నికలు సక్రమంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేందుకు అన్ని రాజకీయపార్టీల నాయకులు సహకరించాలని లక్కిరెడ్డిపల్లి సి.ఐ జీవన్ గంగనాథ్ బాబు అన్నారు.శనివారం గాలివీడు ఎస్సై వెంకటప్రసాద్ తో కలసి స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ రాజకీయపార్టీల నాయకులు, వారి ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిలిపివేయాలన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా బహిరంగ సభలు, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. ఓటర్లను పోలింగ్ బూత్‌లవరకు చేర్చేందుకు వాహనాలు సమకూర్చకూడదన్నారు. నియోజవర్గాలతో సంబంధంలేని వ్యక్తులు, ఇతరప్రాంతాల పార్టీల నేతలు ఎట్టిపరిస్థితుల్లోనూ పోలింగ్ రోజున స్థానికంగా ఉండకూడదని చెప్పారు.

టీడీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని నేలటూరు పంచాయతీలో గోపిరెడ్డిపల్లె గ్రామం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో రామయ్య ఆయన అనుచరులు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ సమక్షంలో ముడమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అదేవిధంగా బ్రహ్మంగారి మఠం కొత్తూరు గ్రామానికి చెందిన ఆవుల దస్తగిరి నాయుడు ఆయన అనుచరులు కూడ పార్టీలో చేరారు. అదేవిధంగా మండలంలోని గంగిరెడ్డిపల్లె గ్రామం నుండి వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో పలు కుటుంబాలు చేరాయి. ఈ సంధర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. టీడీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామాలతో పాటు రాష్ట్రం కూడ అభివృద్ధి చెందుతుందని అన్నారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధిని చేసి చూపిస్తానని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోలా శ్రీనివాసులు, శ్రీరాములు, టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మదనపల్లి బైక్ ర్యాలీకి తరలిన తెదేపా

విశాలాంధ్ర–రామసముద్రం: మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి శాసన సభ అభ్యర్థి షాజహాన్ భాష మదనపల్లిలో నిర్వహించిన బైక్ ర్యాలీకి రామసముద్రం మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మండలం నుండి యువత నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 13 సోమవారం మదనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా షాజహాన్ భాషకు రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందరికీ అందిస్తామని చెప్పారు. ఈ ర్యాలీలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీజడ్పిటిసిలు, ప్రస్తుత సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జ్లు, కార్యక్రమంలో కృష్ణంరాజు యాదవ్ మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి రూపేష్ రెడ్డి శివశంకర్ చిన్ను స్వామి రాజేష్ శ్రీనివాస నాయుడు మట్లవారిపల్లి కిట్ట రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధే నా లక్ష్యం

స్వతంత్ర అభ్యర్థి అల్లే

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు నియోజకవర్గం లో అభివృద్ధి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి అల్లే ప్రభావతి అన్నారు. శనివారం మండలంలోని దోడియం, రామచంద్రయపల్లె, పొన్నం పల్లె, తొర్రివేముల మొదలైన గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లే మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఒక్కసారి ఎమ్మెల్యే గా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని ఆరోపించారు. ఉక్కు పరిశ్రమ, మండల కేంద్రములో టెక్స్ టైల్ పార్క్, అర్హులైన పేదలకు ఇళ్ళు వంటి కార్యక్రమం చేపట్టడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వద్దిరాల పరిసరాల గ్రామాలలో ఎసిసి పరిశ్రమ నిర్మాణం విషయం లో ఎమ్మెల్యే పట్టించుకోలేదని విమర్శలు చేశారు. కాబట్టి ప్రజాసమస్యల పరిస్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఒక్కసారి గాజు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో అల్లే అనుచరులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన 30 కుటుంబాలు

పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన పుత్తా

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు మండల పరిధిలోని అంబవరం గ్రామంలో టిడిపి నాయకులు ఫైర్ శివారెడ్డి, తిమ్మారెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైసిపి నాయకులు నల్లమాచూ కృష్ణారెడ్డి, నల్లమాచూ శివారెడ్డి, నల్లమాచూ సతీష్ రెడ్డిలు వారితోపాటు ముగ్గురు వాలంటరీలు నవనిశ్వర్ రెడ్డి, పులి శివశంకర్, నల్లా మునిష్ లు, గ్రామంలోని 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు, వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ టిడిపి గెలుపు తథ్యం, మన రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం, వైసీపీ లో జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా న్యాయం జరిగిందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు.

అనాధ వృద్ధుడు మృతి అంత్యక్రియలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప నగరం శంకరాపురం కు చెందిన శ్రీ నారాయణాద్రి సేవా ట్రస్ట్ నిర్వాహకులు సామాజిక సేవకులు "సాయి "విజ్ఞప్తి మేరకు, రిమ్స్ అవుట్ పోస్ట్ పోలీస్ల విన్నపం మేరకు అనారోగ్యంతో మరణించిన సుబ్రహ్మణ్యం రావు అనే 70సంవత్సరాల అనాధ వృద్ధునికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందనీ. మేము సైతం సభ్యులు అయ్యవారయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో, రాము, అయ్యవారయ్య, రామరాజు, భాను, సురేష్,

పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పనులు వేగవంతం చేయండి - పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడింగ్ పటిష్టంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రాయచోటి పట్టణంలోని నురాని మసీదువీధి, గుర్రంకొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పోలింగ్ కేంద్రాలు, మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, ఈశ్వరమ్మ కాలనీలోని పోలింగ్ కేంద్రాలను కురబలకోట మండలం, మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ర్యాంపు, తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్, లైటింగ్ తదితర వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా బార్ కేడిగ్ పటిష్టంగా ఉండాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకొనెల పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు,వీల్ చైర్స్ తో పాటుగా బియల్ఓ, విఆర్ఏను వారికి సహాయకులుగా అందుబాటులో ఉంచాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు వారి సమీపాన ఉన్న పోలింగ్ కేంద్రం లొకేషన్,మరియు బి యల్ ఓ,లేదా వి ఆర్ ఏ ఫోన్ నెంబర్ వారికి తెలియజేయాలని,ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఐ పాడ్, టాబ్స్ మరియు ఇతర ఎలెక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి తీసుకువెళ్ళడానికి అనుమతిలేదని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వీడియో కవరేజ్,మరియు వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీడియో కవరేజ్ కు సంబంధించి ఏయే పోలింగ్ కేంద్రంలో వీడియో కవరేజ్, వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేసేది వంటి పూర్తి వివరాలను మరియు వీడియో కవరేజ్ చేసే వ్యక్తి పేరు ఫోన్ నెంబర్ల వివరాలను నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మదనపల్లె జడ్పీ హైస్కూల్ కురబలకోటలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను పరిశీలించి ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో రంగ స్వామి, మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్, మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఫ్యాన్ గిరా గిరా తిరగాలి

గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్: గల్ఫ్‌లో ఉన్న ప్రవాసాంధ్రు లకు టెలిఫోన్ చేసి మీ కుటుంబ సభ్యులకు, మిత్రులకు, బంధువులకు టెలిఫోన్ చేసి మీ మీ నియోజకవర్గంలో ఉన్న పార్లమెంట్, శాసనసభ అభ్యర్థుల గుర్తు ఫ్యాన్ కు ఓటు వేయమని చెప్పాలని గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ గల్ఫ్ టీం గల్ఫ్ ప్రవాసాంధ్రులకు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సమస్యలపై ఎటువంటి హామీ ఇవ్వక పోయినా మంచి మనసున్న ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారు. జగనన్న ముఖ్యమంత్రి అయితేనే 5 సం: లలో గల్ఫ్ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని ఇలియాస్ తెలిపారు. మా పార్టీ 2014 నుంచి 2019 వరకు అధికారంలో లేకపోయినా కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పి. మిథున్ రెడ్డి మా సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. జగనన్న అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలతో పాటు గల్ఫ్ సమస్యలు పరిష్కారం అవుతాయి అని తప్పకుండా గల్ఫ్‌లో ఉన్న ప్రవాస భారతీయులు టెలిఫోన్ చేసి 13-05-2024 న జరిగే ఎన్నికల్లో పార్లమెంట్, శాసనసభ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తు కు తప్పకుండా ఓటు వేయమని మీ కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు విజ్ఞప్తి చేయాలని ఇలియాస్ ఫోన్ లో మనవి చేశారు. ఈ కార్యక్రమంలో కువైట్ కో కన్వీనర్ షా హుస్సేన్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు గజ్జల నరసారెడ్డి, కడప ఎన్ఆర్ఐ సభ్యులు షేక్ అన్వర్ బాషా, బాబు భాయ్, షేక్ గయాజ్, షరీఫ్, ఫారూఖ్ పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర–రాయచోటిటౌన్: సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో ఎల్లుండి పోలింగ్ దృష్ట్యా ఎలక్షన్ కమీషన్ ఎంసీసీ జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాలతో రాయచోటి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని లాడ్జిలు , కళ్యాణ మండపాలు,వసతి గృహాలలో విస్తృత తనిఖీలు చేశారు. తనిఖీలలో ఎంసీసీ నోడల్ అధికారి కమీషనర్ వాసుబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఏఎస్ఐ జోషఫ్ పాల్గొన్నారు. బయట వ్యక్తులకు గదులు కేటాయించరాదని,అలాంటి వ్యక్తులు ఎవరైనా ఉంటే వెంటనే అధికారులు,పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేశారు. ఎన్నికల నేపథ్యంలో కోడ్ను అమలులో ఉన్నందున ఎన్నికల నియామవళి ఉల్లంగిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

భారీ ర్యాలీ నిర్వహించిన అభ్యర్థి షాజహాన్ భాష

విశాలాంధ్ర–మదనపల్లి: మదనపల్లి నందు శనివారం ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎం. షాజహాన్ భాష ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా గృహం వద్ద నుండి కార్యకర్తలు నడుమ చిత్తూరు బస్టాండ్ వరకు ర్యాలీగా చేరుకొని అక్కడి నుండి నెహ్రూ బజార్ మీదుగా అప్పారావు వీధి నుండి బెంగళూరు బస్టాండుకు చేరుకోగా అక్కడ రెండు జెసిబి లతో ఆయనపై కార్యకర్తలు అభిమానులు పూల వర్షం కురిపించారు అనంతరం అక్కడినుండి మల్లికార్జున సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా నీరు గట్టు వారి పల్లి వద్దకు చేరుకొని అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సోమవారం జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, అదేవిధంగా ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చమరగీతం పాడాలి

టీడీపి నేత మల్లెల రవీంద్ర రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనకు చమరగీతం పదాలని మండల టీడీపి నేత మల్లెల రవీంద్ర రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని దోడియం గ్రామంలో విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లెల రవీంద్ర రెడ్డి మాట్లాడుతు రాష్ట్రములో అవినీతి ఎక్కువై అభివృద్ధి మరచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తు కు జమ్మలమడుగు కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి కి కమలం గుర్తు కు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపి నేతలు భాస్కర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, విజయ భాస్కర్ రెడ్డి, వడ్డీకాసులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరగాలి:సిఐ

విశాలాంధ్ర -రామాపురం : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని 13 గ్రామపంచాయతీలో 32 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని సిఐ గంగాధర్ బాబు. తాసిల్దార్ శ్రీనివాసులు. కూటమి వైఎస్ఆర్ పార్టీ నాయకులకు కార్యకర్తల సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణములో శనివారం సాయంత్రం కూటమి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులతో వారు ఎన్నికల విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా ఓటు వేసుకునే విధంగా ఏజెంట్లు చూడాలన్నారు. ప్రజలను ఎలాంటి భయభ్రాంతులను గురిచేసిన గ్రామ నాయకుల బాధ్యత ఉంటుందన్నారు. ఏజెంట్ పోలింగ్ కేంద్రంలో ఏజెంట్ గా ఉన్న వ్యక్తి మళ్లీ మళ్లీ బయటికి రాకూడదని భోజనం టైం లో రావాల్సి ఉంటుందన్నారు. వారి స్థానంలో రిలీఫ్ ఏజెంటు ఉండడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు ఎవరి పని వాళ్లు చూసుకుని ప్రజల ద్వారా ఓటు వేపించాలని అన్నారు. ఏజెంట్లు ఘర్షణలు దిగితే వారిని బయటికి పంపడం జరుగుతుందన్నారు. పోలింగ్ జరిగే కేంద్రాల్లో నలుగురు ఒకచోట ఉండకూడదని గుంపులుగా ఉండకూడదని అటు ఉన్న యెడల వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. రామాపురం మండలంలో మంచి పేరు ఉందని ఆ పేరును మీరు చెడగొట్టకూడదని అన్నారు. సెల్ ఫోన్స్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల వద్దకు తీసుకు వెళ్లకూడదు అన్నారు. చట్టాలను గౌరవిస్తే మిమ్మల్ని కూడా మేము గౌరవిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న గ్రామాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఎవరైనా ఎలాంటి పరిస్థితిలో కూడా నలుగురు కలిసి ఒకచోట ఉండకూడదు అన్నారు. గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు కనబడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి. ఏఎస్ఐ శ్రీనివాస్ శర్మ .పోలీస్ సిబ్బంది. కూటమి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో సెక్షన్ 144 అమలు

- మే 11 సాయంకాలం 6 గంటల నుంచి జూన్ 6 వరకు అమలు

- జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో ఈనెల 11వ తారీకు సాయంకాలం 6 గంటల నుంచి జూన్ 6వ తారీకు వరకు సెక్షన్ 144 అమలులో ఉంటుందని జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు మరియు లోక్ సభకు సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి మరియు ఎన్నికల నిర్వహణలో అవాంఛనీయ సంఘటనలను నివారించడం కోసం అన్నమయ్య జిల్లాలో క్రింద తెలిపిన విధంగా సిర్ పిసి 1973 లోని సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు.

రాయచోటిలో ఎన్నడూ చూడని అభివృద్ధిని చేశాం

- విలేకరుల సమావేశంలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని చేశాం అని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా చేశామన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశామన్నారు. పక్క ప్రాంతాలైన రాజంపేట మదనపల్లిలో పోటీ చేసే అభ్యర్థులు మేము జిల్లా కేంద్రం చేస్తాం మాకు ఓటేయండి అని అడుగుతున్నారని అన్నారు. నేను జిల్లా కేంద్రం చేశాను నాకు ఓటేయండి అని నేను అడుగుతున్నానన్నారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో మంచి అభ్యర్థిని ఎన్నుకోండి అన్నారు. ఎవరు అభివృద్ధి చేశారో, చేస్తారో అనే వాళ్ళనే ఎన్నుకోండి అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి

అమీర్ బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు అన్నారు. శనివారం కడప నగరంలోని 27వ డివిజన్లోని గౌస్ నగర్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి మరియు కడప ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి గెలుపు కోసం ఓటు వేసి, వేయించి గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్ బాబు ఇంటింటికీ తిరిగి చంద్రన్న సంక్షేమ పథకాలను వివరించి, ఓట్లు అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ మరియు జనంలో ఉన్న ప్రజాదారణ చూసి ఖచ్చితంగా మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మరియు మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎన్నారైలు ముస్తాక్, రహ్మతుల్లా, అలీ, టీడీపీ పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్, టీడీపీ నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, టీ.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మలపాటి, బుల్లెట్ నూర్, ఫిరోజ్, టి.ఎన్.ఎస్.ఎఫ్ నగర అధ్యక్షులు అనిల్ , టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మంచివారికే ఓటు వేయండి

నిజాయితీకి నిబద్ధతకు పట్టంకట్టండి

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక మాలమహానాడు కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ తెలిపారు. 2024వ సంవత్సరం మే 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల వివేకంతో ఆలోచన చేసి నిజాయితీకి నిబద్ధతకు పట్టం కట్టాలని మంచివారిని ప్రజాప్రతి నిధులుగా ఎన్నుకోవాలని అన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పెద్ద ఆయుధమని ఏటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలని ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అంటే ప్రజల కన్నీళ్లు తుడిచే వారే కావాలి తప్ప ప్రజల కన్నీళ్లకు కారణం కాకూడదని తాత్కాలిక ప్రయోజనాలు చూడకుండా ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వారిని సమర్థులు గుణవంతులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నీతివంతమైన నిస్వార్థ రాజకీయ నేతలను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలని మనందరికి విద్య వైద్యం న్యాయం ఆహార భద్రత ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రయత్నం చేసేవారికి మనం ఓటేద్దాం సమాజంలో సమతను సౌభ్రాతృత్వాన్ని నెలకొల్పే సంక్షేమరాజ్యాం కోసం మనం ఓటేద్దాం భవిష్యత్ తరాలకు బాటలు వేద్దాం అని పిలుపునిచ్చారు.

పట్టణంలో జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు టౌన్ లో గల వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ తన టీం అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్ర వారం పీలేరు టౌను లోని ఒక రెస్టారెంట్ బారును మరియు గర్ని మిట్ట లోని మద్యం దుకాణాన్ని కూడా ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం నడుచు కోవాలనీ సంభందిత సిబ్బంది కి సూచనలు జారీ చేసారు. రూల్స్ ను అతిక్రమిస్తే చర్యలు తప్పవని చిన్న పొరపాట్ల కు కూడా తావివ్వకుండా మసలు కో వాలన్నారు.మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని చెక్ పోస్టు లను కూడా ఆకస్మికంగా తనిఖీలు చేయడమే కాకుండా మదనపల్లిలోని మద్యం డిపోను కూడా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. సంభందిత రిజిస్టర్ ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ - ఇన్స్ పెక్టర్ రామ కృష్ణ శాస్త్రి, పోలీస్ సబ్ - ఇన్స్ పెక్టర్ గాయత్రి, జి ఎస్ టి ఓ అధికారి హేమంత్ కుమార్ తో పాటు టీం సభ్యులు సుధాకర్,విజయ్ మరియు రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలి: అరిపుల్లా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మాజీ డిప్యూటీ మేయర్ ఆరిపుల్ల అన్నారు శనివారం కడప నగరంలోని బేస్తావీధిలో మాజీ డిప్యూటీ మేయర్ టిడిపి నేత అరిపుల్లా యువతకు టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలకు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ఎంతో మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఇప్పటి వరకు జగన్మోహన్ రెడ్డి మన ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు. కడప లో అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. కడప లో అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే ఆ సమస్యలన్నిటిని వేగంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈనెల 13వ తేది జరగబోయే ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపి పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి తో పాటు ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

.. ముగిసిన ప్రచార ఘట్టం

(మొదటి పేజీ తరువాయి) మీ బిడ్డ చూశారు. ఈ పథకాలను కొనసాగించాలంటే మళ్ళీ మీ బిడ్డ అధికారంలోకి రావాలని కోరారు .అవినాష్ రెడ్డి పై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారని అవినాష్ రెడ్డి చిన్నపిల్లవాడని , అతని జీవితాన్ని నాశనం చేస్తున్నారని మాట్లాడ డం జరిగింది. తెలుగుదేశం పార్టీని చంద్రబాబు నాయుడు ఎన్నికల పర్యటనలో భాగంగా ప్రొద్దుటూరు ,కడప, రాజంపేటలో పర్యటించా రు. వైసీపీ ప్రభుత్వంతో రాష్ట్రం రాష్ట్రం వెనుక బాటుకు గురైవందని ,ఈ ఎన్నికల్లో టీడీపీకి అధికారం కట్టబెట్టి జగన్ ను ఇంటికి పంపాలని కోరారు. వీరితో పాటు రాజంపేట బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కళ్యాణ్ మాట్లా డుతూ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని మాట్లాడారు. ముగ్గురు అధి నేతల తో పాటు బిజెపి కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు .బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధరేశ్వరి కడప, బద్వేలు ,ప్రొద్దుటూరు బహిరంగ సభల్లోశ పాల్గొ న్నారు. కూటమిని అధికారంలోకి తేవాలని పిలు పుని చ్చారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారా యణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్య దర్శి ముప్పాళ్ళ నాగేశ్వర రావు, జాతీయ కార్య వర్గ సభ్యులు అజీజ్ భాషా, కార్యదర్శి వర్గ సభ్యు లు ఓబులేసు, ఈశ్వరయ్య కడప,రాజంపేట సీపీ ఐ అభ్యర్థులు చంద్ర, విశ్వనాథ్ లను గెలిపిం చాలని కోరుతూ ప్రచారం చేశారు. నారాయణ, ఓబు లేసు లు కూడా ఎన్నిక ప్రచారానికి చివరి రోజైన శనివారం రాహుల్ గాంధీతో కలిసి కడప ఎన్ని కల బహిరంగ సభలో పాల్గొన్నారు .అనంత రం ఆ పార్టీ తరఫున అభ్యర్థి పోటీ చేస్తున్న కమలా పురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా రు. ఆయన మాట్లాడుతూ షర్మి ల గెలుపు రాజకీయా లకు మలుపు అన్నారు. జగన్మోహన్ రెడ్డి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పెరటి తులసి వనంలో మొలసిన గంజాయి మొక్కని మాట్లాడారు. ఇలా పలువురు జాతీయ నేతలు, రాష్ట్ర పార్టీల అధినేతలు, జాతీ య పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భువనేశ్వరి లాంటి ప్రముఖులు ప్రచారంలో పాల్గొని ప్రచార హోరెత్తించారు.

వివేకా అస్త్రంగా షర్మిల,సునీతలు: కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల ఈ ఎన్నికల ప్రచారంలో తన చిన్నాన్న వైయస్ వివేక హత్యను ప్రధాన ప్రచార అస్త్రంగా సాగించారు.ఆమెతో పాటు వివేక కూతురు సునీత శృతి కలిసారు .ఇద్దరు కూడా వివేక హత్య పై ఆరోపణ చేస్తూ కడప పార్లమెం టు వైసిపి అభ్యర్థి అవినాష్ రెడ్డిని టార్గెట్ చేశారు .ఆయనను కాపాడడంతోపాటు పార్లమెంట్ టికెట్ కూడా ఇచ్చారంటూ జగన్ విమర్శిస్తూ వచ్చారు. హత్య కేసు రుజువు కానందువల్ల ఆ అంశాన్ని ప్రస్తావించవద్దని కడప కోర్టు ఆదేశం చినా వారు ఆ అంశాన్ని మాట్లాడు తూ రావడం పట్ల వారికి కోర్టు జరిమానా కూడా విధించడం జరిగింది. వివేక హత్య కేసును ప్రధానంగా తీసు కొని న్యాయపోరాటం అంటూ ప్రచారం సాగిం చిన షర్మిలకు ఈఅంశం సానుకూరిస్తుందో చూడాలి.

రాజకోట రాజసం.. ఎవరి వశం..?

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్నికలు రానే వచ్చాయి. ప్రచారం కూడా శనివారం నాటికి పూర్తయింది. సోమవారం అభ్యర్థుల భవితవ్యములను ఓటర్లు నిర్ణయించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువైన పులివెందులపైనే అందరు గురిపెట్టారు. రాజకోట రాజసం ఎవరి వశం అన్న అంశం తేలాల్సి ఉంది. ఎన్నడూ లేని విధంగా ఈ దఫా సార్వత్రిక ఎన్నికలు అభ్యర్థులకు కీలకంగా మారాయి. నువ్వా నేనా అన్న పోటీ నడుస్తోంది. ప్రచారం కూడా వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్‌పార్టీలు హోరెత్తించాయి. గెలుపుపై ఎవరు ధీమా వారు వ్యక్తంచేస్తున్నారు. 1978 నుంచి 2019 వరకు వైఎస్ కుటుంబ సభ్యులు తిరుగులేని విజయం సాధించారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో 2.20 లక్షల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. 1955లో నియోజక వర్గం ఏర్పడింది. అప్పటినుంచి ఇప్పటివరకు 17 పర్యాయా లు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆయా రాజకీయ పార్టీ పరంగా పులివెందుల అసెంబ్లీ నుంచి ఎన్నికైన శాసనసభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. 1955లో మొట్టమొదటిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెంచికల బసిరెడ్డి సమీప సిపిఎం అభ్యర్థి గజ్జల మల్లారెడ్డి పై విజయం సాధించారు. అలాగే 1962లో స్వతంత్ర అభ్యర్థి చవ్వా బాలిరెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి పెంచికల బసిరెడ్డి పై గెలుపొందారు 1967లో కాంగ్రెస్ అభ్యర్థి బసిరెడ్డి సమీప సిపిఎం వెంకటరెడ్డి పై విజయం సాధించారు.. అదేవిధంగా 1972లో కాంగ్రెస్ అభ్యర్థి పెంచికల బసిరెడ్డి తమ సమీప స్వతంత్ర అభ్యర్థి ఎస్ ఏ ఆర్ దేవి రెడ్డి పై విజయం సాధించారు. 1978లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సమీప జనతా పార్టీ అభ్యర్థి డి నారాయణ రెడ్డి పై విజయం సాధించారు. 1983లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమీప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎద్దుల బాలి రెడ్డి పై గెలుపొందారు. అలాగే 1985లో కాంగ్రెస్ అభ్యర్థి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమీప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ సదాశివారెడ్డి పై విజయం సాధించారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి వైయస్ వివేకానంద రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డి జ్యోతి రెడ్డి పై గెలుపొందారు. అలాగే 1991 లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుషోత్తం రెడ్డి సమీప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బాలస్వామి రెడ్డి పై విజయం సాధించారు. 1994లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైయస్ వివేకానంద రెడ్డి సమీప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సిరిగిరెడ్డి రామ మునిరెడ్డి పై విజయం సాధించారు. 1999లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమీప టీడీపీ అభ్యర్థి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి పై విజయం సాధించారు. అదే విధంగా 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి సమీప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సతీష్ కుమార్ రెడ్డి పై విజయం సాధించారు. 2011 లో ఉప ఎన్నికలలో వైసిపి అభ్యర్థి విజయమ్మ సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైయస్ వివేకానంద రెడ్డి పై విజయం సాధిం చారు. ఇక 2014 ఎన్నికలలో వైసిపి అభ్యర్థి జగన్మోహన్ రెడ్డి టీడీపీ అభ్యర్థి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి పై విజయం సాధించారు. అదేవిధంగా 2019 ఎన్నికలలో వైసీపీ అభ్యర్థి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమీప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి పై ఘన విజయం సాధించారు. ప్రస్తుతము 2024 ఎన్నికలకు సంబంధించి వైసీపీ అభ్యర్థిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బీటెక్ రవి, ఎస్ పార్టీ అభ్యర్థిగా ధ్రువ కుమార్ రెడ్డి లు రంగములో నిలిచారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్న అంశం ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

కడప అభివృద్ధే కూటమి లక్ష్యం..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం స్థానిక శ్రీరాముల బజార్ లో జనసేన తెలుగుదేశం బిజెపి కూట మి కడప ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి గారిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని జనసేన జిల్లా నాయకులు తుంగ రమణయ్య, ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని తెలిపారు. కడప ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి మాధవి కి ప్రజలు ఓట్లు వేసి వేయించి మెజార్టీ గెలిపిం చాలని పిలుపునిచ్చారు. అధికారంలో వచ్చిన తర్వా త కడప నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలి పారు. కడప నగరంలో ఉన్న యువతకు కుప్పర్తి పరిసర ప్రాంతాల్లో వందల సంఖ్యలో పరిశ్రమ ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియ జేశారు. కడప నగరం ఐదు సంవత్సరాలలో ఇటువంటి అభివృద్ధి జరగ లేదని, కడప నగరంలో కొంతమంది నగరాన్ని దోచుకొని వేల కోట్లు సంపాదించుకున్నారని విమర్శించా రు. కడప నగరంలో మంచినీటి సమస్య పరిష్కారాని కి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల కు నిరుద్యోగులకు అన్ని సౌకర్యాలతో కూడిన గ్రంథాల యా న్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కడప నగర ప్రజలకు యువత కు నిరుద్యోగులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని. కడప అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, 3 వేల రూపాయలు ఇస్తామని తెలియజేశారు. చంద్రబాబు గారు సహకారంతో కడప నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన రాయలసీమ కోఆర్డినేటర్ రంజిత్, సాం ఖ గజ్జల, సాయి స్వరూప్, ,సాయి సిద్ధార్థ, మధు, కిరణ్, కోలమల్లి , ప్రసాద్, మహేష్, సుమన్ పాల్గొన్నారు.

.. సౌకర్యాలు పక్కాగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) వంద శాతం ఓటు హక్కును వినియోగించుకొనేల పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు,వీల్ చైర్స్ తో పాటుగా బి యల్ ఓ, వి ఆర్ ఏ ను వారికి సహాయకులుగా అందుబాటులో ఉంచాల న్నారు. విభిన్న ప్రతిభా వంతులకు వారి సమీపాన ఉన్న పోలింగ్ కేంద్రం లొకేషన్, మరియు బి యల్ ఓ,లేదా వి ఆర్ ఏ ఫోన్ నెంబర్ వారికి తెలియజే యాలని,ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ష్.. అంతా నిశ్శబ్దం- ప్రచారానికి తెర

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్నికల ప్రచారా నికి శనివారంతో తెరపడింది. 13వ తేదీ సార్వ త్రిక ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నగారా మోగినప్పటి నుంచి ప్రచారం వాహనాలు హోరెత్తించాయి. పులివెందుల ప్రాంతం లో కాంగ్రెస్, వైసీపీ, టీడీపీ వాహనాలు ప్రచారంలో జోరు పెంచాయి. ప్రచారంలో విప్లవ గీతాల ట్రైపులో దశదిశలా హోరెత్తించాయి. ఉదయం నుంచి సాయం త్రం పొద్దుపోయే వరకు ప్రచార వాహనాలు అన్ని ప్రాంతాలలో కలియ తిరిగా యి. ఆయా పార్టీల అగ్రనేతలతో పాటు అభ్య ర్థుల పోటోలతో సందడిచేశాయి. గతంలో ఆయా పార్టీల తర పున నాయకులు గ్రామాలకు వెళ్లి ప్రసంగించేవారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో ఆ ప్రసంగాలు ఇప్పుడు రికార్డురూపంలో వినిపించారు. దీంతో సగటు నాయకుడికి పనిలేకుండా పోయింది. ఇప్పుడు గోడలమీద రాతలు ఫోటోలు మచ్చుకైనా కనిపించవు. ప్రచార వాహనాల మీద ఫోటోలు, రాతలను మాత్రమే చూడాల్సి వచ్చింది. స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలకు ఇటువంటి ఆర్భాటాలు ఉండవు. ఒక్క అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు మాత్రమే ఎక్కు వగా ప్రచార వాహనాలు వినియోగించడం పరిపాటి. ఇంత వరకు వీధివీధి, సందుసందున హోరెత్తించిన ప్రచార వాహనా లు ఎన్నికల నిబంధన నేపథ్యంలో శనివారం సాయంత్రానికి నిశ్శబ్ద వాతావరణంలోకి వెళ్లాయని చెప్పడంలో సందేహమేలేదు.

పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే సీఎం లక్ష్యం

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్రములోని బడుగు బలహీన వర్గాల అభివృద్ధే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని మండల అధ్యక్షురాలు చెరెడ్డి సావిత్రి, నేత చెన్నకేశవ రెడ్డిలు అన్నారు. శనివా రం ఉదయం మండలంలోని దొమ్మరనంద్యాల గ్రామంలో వున్నా చెరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సావిత్రి, చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఒక్క జగన్ కె సాధ్యపడుతుందని తెలిపారు. అర్హులైన పేదలకు అమ్మఒడి, చేయూత, ఆరోగ్య శ్రీ వంటి పథకాలు అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు కుతంత్రాలతో రైతు భరోసా, విద్యాదీవేనా వంటి పథకాలు అందకుండా అడ్డుకున్నారని చంద్రబాబు తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్ ఇంటింటికి రాకుండా 70 మంది వృద్దుల మరణానికి కారణం అయ్యారని అందుకు ప్రతి ఫలం తప్పదని హెచ్చరించారు. బాబు సూపర్ సిక్స్ పేరుతో ఓటర్లను మభ్యపెట్టడానికి సిద్ధంగా వున్నారని ఓటర్లు గమనించాలని కోరారు. బాబు అధికారం లోకి వస్తే అన్ని సంక్షేమ పథకాలు రద్దు అవుతాయని ఓటర్లు గమనించాలని విజ్ఞప్తి చేశారు. బాబు అంటేనే మోసం, వెన్నుపోటు పొడవడం, నమ్మక ద్రోహం గుర్తుకు వస్తాయని అదే జగన్ అంటే నమ్మకం, మాట తప్పడు మడిమ తిప్పడం ఉండదని, ఇచ్చిన మాట కోసం ఎంత దూరం అయినా వెళ్తారని ఓటర్లు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. కడప ఎంపీ గా అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే గా సుధీర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో ఫ్యాన్ గుర్తు కు ఓటేసి గెలిపించాలని కోరారు. అలాగే నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ఎమ్మెల్యే గా పోటీలో వున్నా శిల్ప చక్ర పానిరెడ్డి, నంద్యాల లో పోటీలో వున్నా శిల్ప చంద్ర కిషోర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపిస్తే సీఎం జగన్ కగానే మంత్రి వర్గంలోకి తీసుకుంటారని తద్వారా శ్రీశైలం, నంద్యాల అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు. యస్ ఆర్ బి సి కాలువ నిర్మాణం పూర్తి అయితే కొండ సుంకేసాల, నొస్సం, కల్లుట్ల, భీమగుండం, బెస్తావేముల చెరువుల నునిపు కుంటా మైలవరం జలశయానికి నీటి రాకతో సాగు, త్రాగు నీటితో ఇబ్బం దులు ఉండవని తెలిపారు. ఈ విషయం లో ఎంపీ ప్రత్యేక ధృష్టి పెట్టాలని చెరెడ్డి చెన్నకేశవ రెడ్డి కోరడంతో తప్పకుండ కాలువ నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారని ఎంపిపి దంపతులు తెలిపారు. ప్రభుత్వం రాగానే 160 కోట్ల నుండి 200 కోట్ల ఖర్చు తో పూర్తి చేస్తామని ఎంపీ తెలిపినట్టు ఎంపిపి దంపతులు తెలిపారు.ఉక్కు పరిశ్రమ నిర్మాణం, ఏసి సి సిమెంట్ పరిశ్రమ కూడా పూర్తి చేస్తామని తెలిపినట్టు చెరెడ్డి తెలిపారు . జమ్మల మడుగు కూటమి అభ్యర్థి గా పోటీలో వున్నా ఆదినారాయణ రెడ్డి మూడేళ్లు మంత్రి గా ఉన్నప్పటికీ నియోజకవర్గం అభివృద్ధి గాలికి ఓదిలేశాని ఆరోపించారు. ఉక్కు పరిశ్రమ కానీ ఎసిసి కానీ పూర్తి చేయలేదని కాబట్టి నియోజకవర్గం అభివృద్ధి చేసేవారికే ఓటయాలనీ కోరారు.కావున రాష్ట్ర ఓటర్లు అందరు కూడా ఫ్యాన్ గుర్తు కు ఓటేసి వైసీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

నన్ను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటా

విశాలాంధ్ర – పాలసముద్రం: నన్ను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటానని స్వతంత్ర అభ్యర్థి టి.డి. దేవరాజులు అన్నారు ఆయన శనివారం నాడు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి నన్ను గెలిపించండి అని ప్రజలను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చిన ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలకు న్యాయం జరగాలంటే నిస్వార్థమైన నాయకత్వం అవసరమని అలాంటి మనస్తత్వంతోనే మీ ముందుకు నేను వచ్చానని మీ అమూల్యమైన ఓటు గ్యాస్ సిలిండర్ గుర్తుపై వేసి నన్ను అఖండ మెజార్టీతో నా జీవితాంతం మీకు సేవ చేసుకుంటానని ఆయన అన్నారు.

మీఇంటి అడపడుచును ఆదరించండి

కంటిపులి కరుణశ్రీ.స్వతంత్ర అభ్యర్థి

విశాలాంధ్ర–వెదురుకుప్పం: మీఇంటి ఆడపడుచును ఆదరించాలని జిడినెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి కంటిపులి కరుణశ్రీ కోరారు.శనివారం ఆమె మీడియా మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో గ్రామీణ ప్రజల సమస్యలు తెలుకుని పరిష్కారం చూపిస్తూ ప్రజల మన్ననలు పొందిన వారికే ఎమ్మెల్యే గా అభివృద్ధి చేసే అనుభవం ఉంటుందని సుపరిపాలన అందించ గలుగుతామని అన్నారు. ఆదిశగా తనకు ఎంతో అనుభవం ఉందని అన్నారు.కొందరు వారసత్వ రాజకీయాలతో ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేస్తున్నారని అన్నారు.అభివృద్ధి ని మరచి,డబ్బు,మంది మార్బలం తో అధికారమే పరమావధిగా కొందరు ప్రబుద్ధులు ప్రజల్ని ఓట్లకోసం మభ్యపెడుతున్నారని అన్నారు.రాజకీయాల్లో నీతికి నిజాయితీకి తన తండ్రి,మామగారు నిలువుటద్దం గా ఉన్న నేపథ్యం ఉందన్నారు.అలాంటి వారసత్వం తోనే తాను రాజకీయాల్లోకి వచ్చి కార్వేటినగరం మండలంలో సర్పంచ్ గా సేవలు అందిస్తున్నామని చెప్పారు.ప్రజాభీష్టం మేరకు జీడి నెల్లూరు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేయుచున్నానని అన్నారు.ఈనెల 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో వరుస నెంబరు 8,చెప్పులు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా అసెంబ్లీ పంపాలని నియోజకవర్గ ప్రజానీకాన్ని ప్రాధేయపడ్డారు.నోట్లకు ఓటు ప్రజాస్వామ్యానికి తూట్లు అని ప్రలోభాలకు లొంగకుండా నిరంతరం ప్రజాసేవలో వుండే తమను ఓటు రూపం లో ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందేవిధంగా పాలన అందిస్తానని అన్నారు.ప్రతిఒక్కరు అలిచించి నీతికి నిజాయితీ పట్టం గట్టాలని అభ్యర్తించారు.

అవకాశం ఇవ్వండి

అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాం

విశాలాంధ్ర–వెంకటగిరి : నేదురుమల్లి కుటుంబం వెంకటగిరి అభివృద్ధి అభిమానంగా ఇప్పటీవరకు ఎంతో చేసిందని, తనను ఆదరించి అవకాశం ఇస్తే వెంకటగిరి రూపురేఖలు మార్చేలా అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తానని వైయస్సార్సీపి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆయన నివాసంలోని ఎన్ జే ఆర్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరి కొన్ని గంటల్లో జరగబోవు ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్సీపీకి ఏకపక్షంగా పట్టం కట్టబోతున్నారని, సీఎంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి విశాఖలో ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం తధ్యమని చెప్పారు.అభివృద్ధి ప్రణాళికను కాపీ కొట్టిన టిడిపి అభ్యర్థి..సంక్షేమ పథకాలను చంద్రబాబు కాపీ కొట్టిన చందంగా తన అభివృద్ధి ప్రణాళికను టిడిపి అభ్యర్థి కాపీ కొట్టి తన మేనిఫెస్టోలో పొందపరచడం ఓ పక్క సంతోషంగా ఉన్నా... పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన టిడిపి అభ్యర్థి నియోజకవర్గానికి ఏమీ చేయలేక కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ను తన గొప్పగా చెప్పుకోవడం ఏమిటి అన్నారు. టిడిపి రాష్ట్ర మేనిఫెస్టోలో పొందపరచిన అంశాలను తన మేనిఫెస్టో ఒక విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్య లక్ష్మమ్మ హయాంలో వెంకటగిరి భవిష్యత్ తరాల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేయించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు సంబంధించిన మోటార్ల మరమ్మత్తులు చేయించలేక ఓ వాటర్ ట్యాంకును ఏర్పాటుచేసి అపర భగీరథుడుగా తన అనుచరులతో పొగిడించు కున్నారని నేదురుమల్లి తెలిపారు.

థామస్ ఆడబిడ్డల అండాశయాలతో వ్యాపారం చేసే ఒక బ్రోకర్

-థామస్ నువ్వు డాక్టర్ ఎలా అయ్యావు.. నీకు అర్హత ఉందా -డాక్టర్ రమ్యాను చంపింది నువ్వు కాదా...?
-నీవు డాక్టర్ అని అపిడివిట్లో ఎందుకు పొందు పరచలేదు..? -థామస్‌పై నిప్పులు చెరిగిన డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర – కార్వేటినగరం: టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ ఆడబిడ్డల అండాశయాలతో వ్యాపారం చేసే ఒక బ్రోకరని, పేదల రక్తాన్ని పీల్చి, దనవంతుడైన ఒక రాక్షసుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం పుత్తూరు సాక్షి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక థామస్ నాపై బురద చల్లేందుకు పొదిరికుప్పం గ్రామాన్ని నేను కాల్చినట్లు చెబుతున్నావు, అయితే 1983 నాటికి నీ వయస్సు ఎంత, నా స్వగ్రామం పాదిరికుప్పం గ్రామాన్ని కాల్చుకోవాల్సిన అవసరం నాకు ఏముందని థామస్ వైఖరిపై డిప్యూటీ సీఎం నిప్పులు చెరిగారు. థామస్ నీజ జీవితం ఇక్కడి ఎవ్వరికి తెలియదనుకోకు. నీవు డాక్టర్ ఎలా అయ్యావు. డాక్టర్ అని చెప్పుకోవడానికి నీకు అర్హత ఉందా..? అని ప్రశ్నించారు. నీ స్వలాభం కోసం గైనికాల్జిస్టు డాక్టర్ రమ్యను అతి దారుణంగా చంపింది నీవు కాదా అని ప్రశ్నించారు. నువ్వు ఒక యంబ్రోలజిస్టు మాత్రమే, కానీ మునస్వామి అనే పేరును కప్పి పెట్టి తమినాడు .విదేశీలను ఏమార్చడానికి మేక వన్నెపులిలా గొప్ప శాస్త్ర వేత పేరును అంటగట్టుకుని డాక్టర్గా నిలువున దోపిడీ చేసే వాడు నన్ను నా కుటుంబాన్ని విమర్శించడమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీవు నిజమైన డాక్టర్ అయితే ఎన్నికల అధికారికి సమర్పించి అపిడ్విట్లో ఎందుకు డాక్టరని ఇవ్వలేక పోయావు, నీవు నకిలీ డాక్టర్గా ప్రజలను మోసం చేయడం ప్రజలందరికీ తెలుసన్నారు. నీవు సంతానం పేరుతో చేసే మోసానికి నా డ్రైవర్ వేలు సాక్షి అన్నారు. అతని వద్ద ఎంత తీసుకున్నావో మాకు తెలుసన్నారు. అలాగే, నీవు హత్యచేసిన రమ్య కూడా ఒతికే ఉందని, ఆమెను కూడా త్వరలో మీడి యా ముందుకు తీసుకొచ్చి నీ చరిత్ర బట్టబైయలు చేసి. చట్ట పరంగా శిక్ష పడేలా చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. నేను ఎలాంటి నేరం చేయలేదని చర్చిలో ప్రమాణం చేయగలవా అని సవాల్ విసిరారు. అదే విధంగా నేను అవినీతి చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని, నిరూపించక పోతే రాజకీయం నుంచి తప్పుకోవడానికి నువ్వు సిద్ధమా అని అన్నారు.థామస్ నీ చరిత్ర విప్పితే నీ అవినీతి చదల్లపుట్టల బయటకు వస్తున్నాయని, అది కూడా త్వరలోనే ప్రజలకు ముందు ఉంచి నీకు సరైన గుణపాఠం నేర్పుతానని హెచ్చరించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించండి: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర– రామచంద్రాపురం : ఈవీఎం లో అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను వరుస నంబర్ – 1, ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్పను వరుస సంఖ్య – 4 ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని చంద్రగిరి వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అభ్యర్థించారు శనివారం మండలంలోని కుప్పం బాదూరు లో ఎన్నికల ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే నా కుటుంబం ప్రజాసేవకు నా జీవితం అంకితం చేస్తా నియోజకవర్గంలో ఎవరికి ఏకష్టం వచ్చినా.. పండుగ వచ్చినా.. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటున్నాం.. అందుబాటులో ఉంటున్నామన్నారు.రాష్ట్రంలోనే చంద్రగిరికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దక్కుతుందన్నారు ప్రభుత్వ పథకాలే కాదు.. వ్యక్తిగతంగా కూడా ప్రజలకు సాయం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు ప్రతిపక్ష పార్టీల మోసపూరిత హామీలు నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు రామచంద్రాపురం మండలం కుప్పంబాదూరులో జరిగిన తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సమావేశానికి తరలివచ్చిన అశేష ప్రజానీకం తరలివచ్చారు ప్రజల మధ్య నడుస్తూ.. అభివాదం చేస్తూ ముందుకు సాగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని భుజాలపై ఎత్తుకొని అభిమానాన్ని పార్టీ శ్రేణులు చాటుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు.. అన్ని విధాల అండగా ఉంటా.. మీ బిడ్డగా ఆదరించండి..ఈవీఎం లో అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను వరుస నంబర్ – 1, ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్పను వరుస సంఖ్య – 4 ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు.. ప్రజలే నా కుటుంబం.. ప్రజాసేవకు నా జీవితం అంకితం మన్నారు రాష్ట్రంలోనే చంద్రగిరికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దక్కుతుందన్నారుప్రభుత్వ పథకాలే కాదు.. వ్యక్తిగతంగా కూడా ప్రజలకు సాయం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం.. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత హామీలు నమ్మవద్దని ప్రజలకు హితవు పలికారు..చంద్రగిరి నియోజకవర్గంలో సైనికుల్లా పనిచేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యత అంటూ హామీ ఇచ్చారు. మండలంలో ప్రజలు చూపుతున్న ఆధరణ మే 13వ తేదీన జరిగే పోలింగ్ ఫలితాల నిదర్శనంగా నిలుస్తున్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు ఏవి బ్రహ్మనందం రెడ్డి ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,వల్లేటి ఢిల్లీ భానుకుమార్ రెడ్డి, మురుగయ్య, గిరిధర్ రెడ్డి, రమేష్ రెడ్డి, చిట్టిబాబు నాయుడు,జ్యోతి, కవిత, సెంథిల్ కుమార్,భీకిరెడ్డి, గోపి నాథ్ చౌదరి, గణపతి రెడ్డి, గోవర్ధన్ యాదవ్, భాస్కర్ యాదవ్, లావణ్య చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి,యం లోకనాథ్, కొట్టే వేణునాధ రెడ్డి, మధు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ, బిజెపి సంయుక్త ప్రచారం

విశాలాంధ్ర–చిల్లకూరు: మండల పరిదిలో తెలుగుదేశం మరియు భారతీయ జనతాపార్టీ లు సంయుక్తంగా శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తు పై వేసి యంయల్ ఏగా పాశిం సునీల్ కుమార్ ను , మరో ఓటు కమలం గుర్తు పై వేసి తిరుపతి యంపి గా వెలగపల్లి వరప్రసాద్ రావును గెలిపించాలని కోరారు. జడ్పీటిసి మన్నెం శీనయ్య, టిడిపి నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు అలకుంట సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు యారం వెంకటసుబ్బయ్య, మాజీ యంపిటిసి బూతు సుబ్రమణ్యం, బత్తల నాగరాజు, అన్నంరెడ్డీ కిరణ్ తదితరులు ఎన్నికల ప్రచారం విజయవంతం గా

మెరుగైన అభివృద్ధి చేస్తాం :శివశంకర్

విశాలాంధ్ర– బైరెడ్డిపల్లి : ఎమ్మెల్యేగా తాను గెలుపొందితే పలమనేరు నియోజక వర్గాన్ని మెరుగైన స్థాయిలో అభివృద్ధి చేస్తానని పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి శివశంకర్ హామీ ఇచ్చారు. ఆయన ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి స్థానిక చెక్పోస్ట్ వద్ద నుండి బాట గంగమ్మ ఆలయం వరకు ర్యాలీ జరిగిందిఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు అనుకొన్న స్థాయిలో నియోజకవర్గ సమస్యలను పరిష్కరించలేదని తమ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పలమనేరు నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారుబై డ్డిపల్లి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్, రమణప్ప ,బై రెడ్డిపల్లి మండల అధ్యక్షుడు బి ధనంజయ గౌడు, రామప్ప, మరియు మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధిగా రెడ్డివారి గురవారెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : టిడిపి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధిగా రెడ్డివారి గురవారెడ్డి నియమితులయ్యారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా రెడ్డివారి గురవారెడ్డిని ప్రకటించారు. ఈ సందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి గత 32 సంవత్సరాలుగా పార్టీలో పని చేస్తు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ హోదాలలో అనుబంధం విభాగాల్లో పనిచేసి నిరంతరం పార్టీ కోసం పనిచేస్తూ, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రతిపక్షంలోనూ పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతూ, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తు, పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం పనిచేస్తున్న, ప్రస్తుతం రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న నాకు అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడుకి, ప్రముఖ సినీ నటులు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకి, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యువ నేత నారా లోకేష్‌కి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకి, జోన్ ఫోర్ పరిశీలకులు రాంగోపాల్ రెడ్డి కి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చంద్రన్నకే సాధ్యం

: కోట చంద్రశేఖర్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: బడుగు బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే సాధ్యమని నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు.ఆయన శనివారం చివరి రోజు కావడంతో జోరుగా ప్రచారం నిర్వహించారు. భారతీయ సమాజంలో ప్రత్యేక స్థానం కలిగిన వెనుకబడిన కులంగా గుర్తింపబడిన నాయీ బ్రాహ్మణుల సాధికారత చంద్రన్నకే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన బిసి డిక్లరేషన్ లో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి ప్రకటించిన హామీ లను వివరిస్తూ శ్రీకాళహస్తి పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు.రాబోయే శాసనసభ ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి బలపరచిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఓట్లు వేసి అఖండ విజయాన్ని అందించమని పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను కలిసి విజ్ఞప్తి చేశారు.

ఎన్డీయే కూటమి భారీ స్కూటర్ ప్రదర్శన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా శనివారం శ్రీకాళహస్తిలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో భారీ స్కూటర్ ప్రదర్శన నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని మిట్టకండ్రిగ వద్ద ప్రారంభమైన ఈ ప్రదర్శన ఏపీసీడ్స్ కూడలి, బీపీ అగ్రహారం కూడలి, రామసేతు, నెహ్రూవీధి, పెళ్లిమండపం, పాతబస్టాండు మీదుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు సాగింది. ఈ ప్రదర్శనలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన వందలాది మంది పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఎస్సీవీనాయుడు, కోలా ఆనంద్, కొట్టే సాయి తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనలో అందరూ బాధితులే

ప్రైవేటు సేవలో తరిస్తున్న శ్రీకాళహస్తి దేవస్థానం సిబ్బంది

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : "నవ్వి పోదురు మాకేటి సిగ్గు.. తిట్టి పోదురు గాక మాకేటి ఎగ్గు" లాగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం వారి నిర్ణయాలు వింతగా, విచిత్రంగా ఉన్నాయి. ప్రైవేట్ వారు కోరుకున్న స్థలంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి స్థలాలను అప్పణంగా అప్పగిస్తున్నారు. దేవస్థానం దుకాణానికి దిక్కు మొక్కు లేని స్థలం కేటాయించారు. ప్రైవేటు సేవలో తరించి సొంత లాభం చూసుకుంటున్న కొందరు అధికారులు, దేవస్థానం ఆదాయం గురించి మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రైవేటు వ్యక్తులు కోరుకున్న విధంగా దక్షిణ గోపురం సమీపంలో సుపథం మండపంలో దుకాణం ఏర్పాటుకు అనుమతించారు. అంతేగాకుండా గోవులకు పచ్చగడ్డి సరఫరా చేయడాన్ని త్యాగం చేసిన దేవస్థానం ప్రైవేట్ గడ్డి విక్రయానికి కూడా అక్కడే స్థలాన్ని కేటాయించడం జరిగింది. దేవస్థానం తరపున కూడా ఒక స్టాల్ ను ఏర్పాటు చేయడానికి అధికారులు ఆలస్యంగానైనా నిర్ణయం తీసుకున్నారు. అయితే భక్తుల రద్దీ ఉన్న ప్రాంతంలో కాకుండా ఆలయ పరిపాలన భవనానికి వెళ్లే ప్రధాన గేటుకు పక్కన, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగే ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఏదో ఒక చోట ఏర్పాటు చేశారని అనుకున్నా ఆ దుకాణంలో క్యాలెండర్లు, ఫోటోలు మాత్రమే ఉన్నాయి. వీటిని కొనుగోలు చేయడానికి భక్తులు ఆసక్తి చూపడం లేదు. ప్రైవేట్ వారికి అవసరమైన స్థలంలో దుకాణం ఏర్పాటుకు సహకరించిన అధికారులు దేవస్థానం స్టాల్ ను సరైన ప్రాంతంలో ఏర్పాటు చేయడంలో, సరుకులు పెట్టడంలో విఫలమయ్యారని చెప్పక తప్పదు.

రాష్ట్ర అభివృద్ధి కోసం తెదేపాను గెలిపించండి

విశాలాంధ్ర-పాకాల : వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోతెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ప్రజలందరికీ సంక్షేమపథకాలు అందుతాయని టిడిపి సీనియర్ నాయకులు ఢిల్లీ హరినాథ్ తెలిపారు. శనివారం పాకాల మండలంలోని దామలచెరువులో హరినాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాల వల్ల కలిగే లబ్ధి వివరించారు.రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన పోవాలంటే తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు, పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారన్నారు. దామలచెరువులో గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయిస్తానని నాని హామీ ఇచ్చారని దీనివలన దామల చెరువు పరిసర ప్రాంతాల్లోని వారికి ఉపాధి కలుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో బీసీ, ఎస్సీ లకు 50 సంవత్సరాలకే 4000 రూపాయలు పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వటం,స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు,సంవత్సరానికి మూడు సిలిండర్లు,ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు,3000 రూపాయలు నిరుద్యోగ భృతి,అన్నదాత పథకం కిందప్రతి రైతుకు 20,000 వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందనితెలిపారు. సోమవారం జరగనున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివర్తి నానిని ఎమ్మెల్యేగా , దగ్గు మల్ల ప్రసాద్ రావు ను ఎంపీగా గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలుపుకు పునాది

వైఎస్ఆర్సిపి అభ్యర్థి రాజేష్

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : ఎన్నికల గడువు ముగిసింది రాజకీయ పార్టీలు ప్రచార వేగాన్ని ముమ్మరంగా సాగుతున్నాయి. మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి నాయకులు శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్యవేడు నియోజకవర్గం జె సి ఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి నూకతోట రాజేష్ బహిరంగ ర్యాలీ నిర్వహించారు, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు, మండల కేంద్రంలోని గ్రామంలో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు, సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ గెలవాలి. అంటే మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కొనసాగించాలంటే ముఖ్యమంత్రి చేయాలని కోరారు, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి గడపకు చేరాయని వెల్లడించారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన నవరత్నాల లాంటి సంక్షేమ పథకాల ద్వారా మరి పెద్ద ఎత్తున లబ్ధి చేకూరే విధంగా మేనిఫెస్టో విడుదల చేశారని వెల్లడించారు. నియోజకవర్గంలో ప్రతి గడపకు జగనన్న పథకాలు చేరాయన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నేడు నాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా సాధికారతో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన రెండో విడత సంక్షేమ పథకాలు జనరంచికంగా నేను మీ వాడిని నన్ను, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని, మీ అమూల్యమైన ఓటుతో 13వ తేదీ వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి ముని కృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, గోపాల్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,అందేన భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కె ఎం రాజా, మునిరత్నం నాయుడు, యాచమనేని వెంకటేశ్వర నాయుడు, జయ చంద్ర నాయుడు, ప్రసాద్ పాల్, మాజీ సర్పంచ్ జి గురవయ్య, ఇమామ్ భాష, పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డి బహిరంగ సమావేశానికి బ్రహ్మరథం



విశాలాంధ్ర – చంద్రగిరి: శనివారంతో ప్రచార పర్వం ముగియనున్న నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. చంద్రగిరి బస్టాండ్ ఫోటోలు వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించుకునేందుకు సిద్ధమా అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. సమర్థవంతమైన పాలన, పేదలకు మెరుగైన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఓ వైపు, చెవిరెడ్డి సంక్షేమం మరో వైపు చంద్రగిరి ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అభివృద్ధి మా అభిమతంగా భావించి సర్వతోముఖాభి వృద్ధికి కృషి చేశామన్నారు. మండలంలో పంచాయతీల మరింత అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యత అన్నారు. బహిరంగ సభకు తరలివచ్చిన మహిళలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కరచా లనం చేసేందుకు పోటీ పడ్డారు. అంతకుముందు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గజ మాలతో పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. తప్పక ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చంద్రగిరి గడ్డ వైఎస్ఆర్సీపీ అడ్డాగా చాటిచెప్పాలని ప్రజలకు మరో మారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర – దొరవారిసత్రం : దొరవారి సత్రం మండల పరిధిలోని తల్లంపాడు టోల్ గేటు సమీపంలో, అండర్ బ్రిడ్జి దగ్గర, 87/22-26ల మధ్య, దిగువ రైలు మార్గంలో రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడికి సుమారు 65 నుండి 70 సంవత్సరములు లోపు వయసు కలిగి ఉంటుంది.మృతి దేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.అనంతరం సూళ్లూరుపేట రైల్వే పోలీసులు కొండపనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోండి ఎస్పీ సిద్ధార్థ కౌశల్

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఓటరు ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలంటూ జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఓటర్లకు భరోసా కల్పించారు. ఎన్నికల నేపథ్యంలో ఆయన శనివారం పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన అలవలపాడు(వేంపల్లి), వీరన్నగట్టు పల్లి (ఆర్కే వ్యాలీ) కుమారకాల్వ, గండి కొవ్వూరు(చక్రాయపేట), నల్ల చెరువు పల్లి (వేముల) గ్రామాలను సందర్శించి పరిశీలించారు. గ్రామస్తులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడ వద్దని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పిం చారు. ప్రలోభాలు, బెదిరింపు లు ఎవరైనా చేసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ గారి వెంట ఆర్కే వ్యాలీ సి.ఐ గోవింద రెడ్డి, ఎస్.ఐ రంగారావు, వేంపల్లి ఎస్.ఐ ప్రవీణ్ కుమార్, చక్రాయపేట ఎస్.ఐ వినోద్ కుమార్, వేముల ఎస్.ఐ ధనుంజయుడు, సిబ్బంది ఉన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి ముక్కా రూపా నందరెడ్డి అద్వర్యంలో శనివారం వివి ఖండ్రిక గ్రామ పంచాయతీ పరిధిలోని వైసిపి కి చెందిన 50 కుటుంబాల వారు టిడిపి లో చేరారు.టిడిపి లో చేరిన వారికి రూపా నందరెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 17 వేల కుటుంబాల వారు టిడిపి లో చేరారన్నారు.90 శాతం కూటమి బలం పుంజుకుందన్నారు. కూటమికి తిరుగులే దన్నారు.శ్రీధర్ 20 వేల అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తాడన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో బాగా కష్టపడి సమర్థవంతంగా పనిచేసి కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్ గ్లాస్ గుర్తుపైన, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో బాగా కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. నామినే టెడ్ పదవులు కూడ లభిస్తాయన్నారు. రూపానందరెడ్డి పేద బడుగు బలహీన వర్గాల ఆశాకిరణమని పార్టీలో చేరిన వారు కొనియాడారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - సుండుపల్లె : రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మంత్రి శివారెడ్డి పేర్కొ న్నారు. మండల పరిధిలోని ఇంటింటా ప్రచారంలో భాగం గా శనివారం ఎగువ సుగాలిబిడికి, కొత్తవడ్డేపల్లిలో తెలుగు దేశం పార్టీ నాయకుడు మంత్రి తిరుమలరెడ్డి శివారెడ్డి పర్యటిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుకు ఎంఎల్ఏ అభ్యర్థి సుగావాసి బాలసుబ్రమణ్యం సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతం మీరు అభివృద్ధి చెందాలంటే గెలిపించుకోవాలని సూపర్ సిక్స్ పథకాలు మీ కుటుంబాలలో వెలుగులు నింపు తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు మురళి, మడితాడు ఉప సర్పంచ్ రామ్మో హన్ రెడ్డి, మహేష్ రాజు, వెంకటేశ్వర్లు, ఆనంద్ రెడ్డి, శాంతకుమార్ రెడ్డి,చేన్నకృష్ణ, చెండ్రాయుడు, పాల్గొన్నారు.

జగన్ మాటలు నమ్మి ముస్లింలు మోసపోవద్దు : టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ మాటలు నమ్మి ముస్లిం మైనార్టీలు మోస పోవద్దని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల పక్షపాతి చంద్రబాబు నాయుడు అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపికి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థులకు చెందిన సైకిల్ గుర్తుకు ముస్లిం సోదరులు ఓటు వేయాలని కోరారు. 2019 నుండి 2024 వరకు వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీలకు చాల అన్యాయం జరిగిందని చెప్పారు. ముస్లిం పేద ప్రజలకు ఒక్క పథకం ద్వారా కూడ లబ్ధి జరగలేదని చెప్పారు. ముస్లింలకు ప్రత్యేక మైన పథకం లేకుండా చేసిన ఘనత జగన్ కే దక్కుతుందని చెప్పారు. ఇలాంటి జగన్ కు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. 2014-19 వరకు సాగిన టిడిపి పాలనలో రంజాన్, సంక్రాంతి తోఫాలను అందించడం జరిగిందని చెప్పారు. మసీదుల్లో పని చేసే మౌజన్ లకు, ఇమామ్ లకు ప్రతినెల గౌరవ వేతనాలు చెల్లించే వారని చెప్పారు. జగన్ పాలనలో మసీదులకు రంగులు కొట్టుకొనే పరిస్థితి లేదన్నారు. టిడిపి పాలనలో విదేశాల్లో చదివే ముస్లిం విద్యార్థులకు 15 లక్షల రూపాయలు సహాయం చేయడం జరిగిందని చెప్పారు. ప్రతి మండలంలో శ్మశాన వాటికలకు ప్రహరీ గోడలతో పాటు మసీదులకు మరమ్మత్తులకు నిధులు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఉర్దూను రెండవ భాషగా చేయడం జరిగిందని చెప్పారు. టిడిపి పాలనలోనే రాష్ట్రంలోని విజయవాడ, కడప ప్రాంతాల్లో హజ్ హౌస్ లు నిర్మించడం జరిగిందని తెలిపారు. ముస్లింల కోసం ఇలాంటి పథకాలు అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. పథకాలు అమలు చేస్తున్న చంద్రబాబుకు ఓటు వేస్తారో లేక పథకాలు అమలు చేయని జగన్ కు ఓటు వేస్తారో ముస్లిం ప్రజలు ఆలోచించాలని కోరారు. హౌజ్ కు వెళ్లే ముస్లింలకు 1లక్ష రూపాయల సబ్సిడీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు చెప్పారు. అలాగే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దుల్హాన్ పథకం కింద వివాహాలు చేసుకొనే ముస్లిం ప్రజలకు లక్ష రూపాయల ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ముస్లిం సోదరులందరికి ఉపాధి కోసం రూ 5 లక్షల నుండి రూ 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగుతుందని తెలిపారు. ముస్లింలకు కావాల్సింది మంత్రి పదవులు కాదని జీవన భృతి కావాలని చెప్పారు. ముస్లిం కుటుంబాల్లో ఉన్న పిల్లల అందరికి అమ్మ బడి కింద ఒక్కొక్కరికి 15 వేలు ఇస్తానని బాబు హామీ ఇచ్చినట్లు చెప్పారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ముస్లిం మహిళలకు ఫించన్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. వైసీపీ మాయలో పడి ముస్లిం ప్రజలు మోస పోవద్దని చెప్పారు. ముస్లిం ప్రజల కోసం పాటు పడే చంద్ర బాబుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబును చూసి సైకిల్‌కు ఓటు వేయాలని కోరారు. ఓటును వృధా చేసుకో కుండా ఉండాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐస్ రజాక్, ఫయాజ్, పీరా సాహెబ్, మహబూబ్ షరీఫ్, పూల అల్లాబకష్, లాడెన్, జబిబుల్లా, ఇలియాస్ పాల్గొన్నారు.

150 మంది యువకులు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక పెద్ద దర్గా సమీపం లోని ముస్లిం మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ కార్యాలయంలో శనివారం కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి సమక్షంలో 150 మంది యువకులు వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి రవి రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ కండువాను కప్పి సదర్వంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహా సభ్యుడు ప్రసాద్ రెడ్డి నగర వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి యువకులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో 144 సెక్షన్ అమలు

విశాలాంధ్ర - సుండుపల్లె : సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా సోమ వారం శాసనసభ,పార్లమెంట్,ఎన్నికల జరుగుతున్న సందర్భంగా ప్రతి గ్రామంలో 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సుండుపల్లె ఎస్ ఐ హుసేన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ బూతులకు సమీపాన ఉన్న గృహాలలో కేవలం గృహ సభ్యులు తప్ప బయటి వ్యక్తులు ఎవరు కూడా ఉండకూడదు. పోలింగ్ జరిగుతున్నందున వివిధ రాజకీయ పార్టీల నాయకులు మీ ఇంటి వద్ద ఉండేందుకు ప్రయత్నిస్తారు. అట్టి వారికి మీ ఇళ్ళ వద్ద విడిది ఇవ్వకుండా చూసుకోవాల్సిన భాద్యత మీ ఇంటి యజమాని పైనే ఉంటుంది. ఇట్టి నియమాలను అతిక్రమించి అన్యులకు మీ ఇళ్ళ వద్ద చోటు కల్పించిన యెడల సదరు గృహ యజమానులపైన ఎన్నికల నియమావళి ఆదేశాల మేరకు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

14 నుండి శివాలయంలో బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణ నగర నడిబొడ్డున గల శ్రీ అగస్తేశ్వర స్వామి(శివాలయం) ఆలయంలో ఈనెల 14వ తేది మంగళవారం నుండి బ్రహ్మోత్సవాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు శివాలయం చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్ధానిక శివాలయంలో బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను కమిటి సభ్యులు విడుదల చేశారు. బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకొని ఈనెల 14వ తేది మంగళవారం సాయంత్రం 6గంటలకు అంకురార్పణ స్వామి వారికి బిల్వార్చణ, అమ్మవారికి కుంకుమార్చన, 15వ తేది బుధవారము సాయంత్రం 6గంటలకు శివపార్వతుల కళ్యాణం, 16వ తేది గురువారం గ్రామోత్సవం, అనంతరం యడవల్లి రమణయ్య భాగవతార్ వారిచే గొప్ప హరికథ కార్యక్రమములు, 17వ తేది శుక్రవారం సింహవాహణముపై సాయంత్రం 6గంటలకు ప్రొద్దుటూరు కళాకారులచే కూచిపూడి జానపద నృత్య ప్రదర్శణ, 18వ తేది శనివారం సాయంత్రం 6గంటలకు తాళాల భజన కార్యక్రమము, 19వ తేది సాయంత్రం 6గంటలకు కోలాటము, 20వ తేది సాయంత్రం శ్రీ నటరాజ కళాక్షేత్రం వారిచే 40మంది చిన్నారులతో కూచిపూడి శాస్త్రీయ నృత్య ప్రదర్శణ, 21వ తేది మంగళవారం సాయంత్రం 6గంటలకు శివగాణ భక్తి పాటలు, 22వ తేది సాయంత్రం 6గంటలకు డాక్టర్ బులుసు అపర్ణ గారిచే శివతత్వము ప్రవచనాలు, 23వ తేది గురువారము ఆలయ నాదస్వర బృందంచే మంగళవాయి ద్యాలు, రాయలసీమ తప్పెట్ల విన్యాసము, డ్రమ్స్ వాయి ద్యం, 24వ తేది శనివారం వసంతోత్సవము అనంతరం శ్రీ పార్వతి పరమేశ్వరుల దివ్యప్రసాదము, 24వ తేది శుక్రవారం అశ్వవాహణము, వసంతోత్సవము, 25వ తేది శనివారము పవళింపు సేవ ఆలయ కమిటీ చైర్మెన్ మరియు ధర్మకర్తల మండలి, 28వ తేది ఆదివారం శాంత్యుత్సవము కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కావున భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి కృపాకటాక్షములకు పాత్రులు అగుదరని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మల్లికార్జున రెడ్డి, జనార్ధన్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకటేషు, నాగలక్షుమ్మ, డి.భారతి పాల్గొన్నారు.

వరదకు మద్దతుగా ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య గోపవరం పంచాయతీలోని రాజీవ్ కాలనీలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన తెలుగుదేశం ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు వేయాలని అభ్యర్ధించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా వరదరాజుల రెడ్డిని, ఎంపీగా భూపేష్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ప్రొద్దుటూరు అభివృద్ధి పెద్దాయన వరదరాజుల రెడ్డితోనే సాధ్యం అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్ధాణిక నాయకులు లక్ష్మన్, అంజి, రమణ, బాలు, సుబ్బు, సురేష్, గంగులు, శ్రీను, సుబ్బరాయుడు, డిష్ బాషా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పురాతన బాలకృష్ణుని విగ్రహం గుర్తింపు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం వనిపెంట శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో బాలకృష్ణుని విగ్రహం గుర్తించినట్లు రచయిత, చరిత్ర పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్ శనివారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ఈ ఆలయంలో మొగసాల మండపం ను ముద్ద రాజు కట్టించారు. ఈ మండపం రాతి కట్టడంపై బాలకృష్ణుని ప్రతిమను మహా తేజో విరాజితంగా, కమనీయ శోభితంగా, రమణీయ సమన్వితంగా, రమ్య మోహనం గా చెక్కారని ఆనాటి శిల్పకళా వైభవానికి నిదర్శనమని ఆయన అన్నారు.చెన్నకేశవ గర్భాలయానికి ప్రక్కగా ఉండే శ్రీలక్ష్మిదేవి గర్భాలయం వెనుకగా నాలుగు గజరాజుల మధ్య ఆడుకునే బాలకృష్ణుని ప్రతిమ ను అత్యంత సుందరంగా చెక్కారని ఆయన వివరించారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ప్రహరీ గోడకు లోపలి వైపు బాలకృష్ణుడు సర్పంపై నృత్యం చేసే మరొక ప్రతిమ ఉందని రమేష్ తెలిపారు.ఇదే ప్రహరీ గోడకు వెలుపల వైపు ఒక వృక్షం దగ్గర బాలకృష్ణుడు ఆడుకునే ప్రతిమను ఆనాటి శిల్పులు అద్భుతంగా చెక్కారని రచయిత చెప్పారు.